నెల్లూరుకు చేరుకున్న గుంటూరు టూ తిరుమల యాత్ర

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ లోఎన్డిఏ కూటమి విజయంసాధించిననేపథ్యంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రతెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధు నాయకత్వంలో చేపట్టిన గుంటూరు టూ తిరుమల కాలినడక యాత్ర నెల్లూరు చేరుకుంది. కనగాల మధు ఆధ్వర్యంలో పాదయాత్రలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతి రెడ్డిని నెల్లూరులోని విపిఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. గుంటూరు నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయకులు కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేమంగా తిరుమల చేరుకొని మొక్కు చెల్లించుకోవలసిందిగా కోరారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 10 జులై, 2024. 4పేజీలు



వెంకటాచలం మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటాచలం మండలంలో మంగళవారం కలెక్టర్ ఆనంద్ పర్యటించారు. వెంకటాచలంలోని అంగన్వాడి కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం, చెముడు గుంటలోని జిల్లా పరిషత్ హైస్కూల్, జిల్లా సైన్స్ మ్యూజియాన్ని కలెక్టర్ పరిశీలించారు.తొలుతఅంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారుల హాజరు మెనూ,చిన్నారుల ఆరోగ్య వివరాలను అంగన్వాడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి రుచి చూశారు. పిల్లల బరువు,ఎత్తు మొదలైన వివరాలు తెలుసుకున్నారు. హాజరుపట్టిక,పలురిజిస్టర్లను, యాప్లలో నమోదు చేస్తున్న చిన్నారుల వివరాలను కలెక్టర్ పరిశీలించారు.అంగన్వాడీకేంద్రంలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని నిబంధనలు పాటిస్తూ, చిన్నారులను మంచిగా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్,మీడియాతో మాట్లాడుతూ తాను జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టానని,అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించడంతోపాటు, తాను కూడా పలు విషయాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు చెప్పారు. ఈ అంగన్వాడి కేంద్రం పనితీరు చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అనేక పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఓపి, క్యాజువాలిటీ, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులతో మాట్లాడారు. ఆస్పత్రికి సంబంధించిన పలు విషయాలను వైద్యులు కలెక్టర్కు వివరించారు. వైద్య సేవల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్-వైద్యులకు సూచించారు. అక్కడ నుంచి కలెక్టర్ వెంకటాచలం మండలంలోని చెముడుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న కిట్లు అందరికీ అందాయా అని అధికారులను అడిగారు. బ్యాగులు తప్ప మిగిలిన అన్ని సామగ్రి విద్యార్థులకు అందించామని హెచ్ఎం అరుణ తెలిపారు. అలాగే చెముడు గుంటలోని జిల్లా సైన్స్ మ్యూజియాన్ని కలెక్టర్పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరినీ మ్యూజియానికి తీసుకొచ్చి వారికిసైన్సరమైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలకు కొంత మొత్తం నగదు నిర్దేశించి మెంబర్షిప్ ఇవ్వాలని, తద్వారా విద్యార్థుల వద్ద ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా సైన్స్ మ్యూజియానికి అనుమతించ వచ్చని సూచించారు. విద్యార్థులందరూ ఆకట్టు కునేలా మ్యూజియంలో సైన్సుదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డిఈవో రామారావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం అరుణ, మెడికల్ ఆఫీసర్ వేదవల్లి వాణిశ్రీ, సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ ప్రశాంతి ఉన్నారు.

రాళ్లపాడు రిజర్వాయర్లు పరిశీలించిన సిపిఐ నాయకులు

14

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని రాళ్లపాడు రిజర్వాయర్ ను మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల ఉత్తర కాలువ కలిగిరి నుండి రాళ్లపాడు రిజర్వాయర్ వరకు ఉత్తర కాలువ కర తుమ్మ చెట్లు ఎక్కువగా ఉన్నాయని అలాగే ఉత్తర కాలు కట్టపై పిచ్చి కంపతో ఎక్కువగా నిండిపోయి వెళ్లేందుకు వీలు లేకుండా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఉత్తర కాలువలో నీళ్లు వదిలిన అవి సక్రమంగా రిజర్వాయర్ వెళ్లెందుకు అక్కడక్కడ కాల్వ పూడిక తొ నిండిపోయి ఉందని అన్నారు ఈ విషయంపై రిజర్వాయర్ సంబంధిత అధికారులకు తో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఇక్కడ విధుల్లో ఏ ఒక్క అధికారి కూడా లేదని ఆయన అన్నారు రిజర్వాయర్ నుండి వెళ్లె రెండు కాలువలు సక్రమంగా ఉంటే ఆయకట్టు రైతులకు నీరు సరిపోతుందని అన్నారు అధికారులు మాత్రం చేపల పెంపకానికి సరిపోతుందని అన్నారు అనంతరం చింతల దేవి దగ్గర ఉన్న కామదేను ప్రాజెక్టును పరిశీలించి పలు సమస్యలపై ఆరా తీశారు ప్రాజెక్ట్ జెడి సమస్యలను ఆయన ఆయన దృష్టికి తీసుకుని వచ్చి సమస్యను తెలిపారు ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి ఆనందరావు సిపిఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు షాన్వజ్ మంచాల కొండలరావు ఉన్నారు.

చంద్రబాబు విద్యుత్ శ్వేతపత్రం విడుదలపై కాకాణి ఫైర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు:నెల్లూరు జిలా వైయస్సార్కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగం పై చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రం అబద్ధాల మాయం.జగన్మోహన్ రెడ్డి హయాంలో విద్యుత్ రంగం అభివృద్ధి చెందనట్టుగా చెప్పారు. జగన్మోహన్రెడ్డి విమర్శించేందుకే ఎక్కువ సమయం కటాయించారు.శ్వేత పత్రం అంటే ఆయా రంగంలో ఉన్న పరిస్థితిని వివరించాలి కానీ ఆ సంప్రదాయానికి తిలోదకాలు ఇస్తూ వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.విద్యుత్ ఉత్పత్తిని బ్రహ్మాండంగా పెంచామని చంద్రబాబు గొప్పలు చెప్పుకున్నారు. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ డిమాండ్ 25 శాతం పెరిగింది.80,151 యూనిట్లకు విద్యుత్ డిమాండ్ పెరిగింది.జగన్మోహన్ రెడ్డి హయాంలో విద్యుత్ రంగంలో 4.7 శాతం వృద్ధిరేటు నమోదు అయింది జాతీయ సగటు కంటే ఇది అధికం.చంద్రబాబు హాయంలో కేవలం 1.9 శాతం మాత్రమే వృద్ధి రేటు ఉంది.గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు ప్రస్తావించలేదు.చంద్రబాబు అన్నీఅబద్ధాలే చెప్పారు. విద్యుత్ రంగాన్ని అప్పుల కుప్పగా చేశారని ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు విద్యుత్ రంగా బకాయిలు 29 వేల 550.కోట్లుగా ఉన్నాయి.ఆయన దిగిపోయే నాటికి 2019 నాటికి అబకాయిలు 86, 215 కోట్లకు చేరాయి. డిస్కమ్ లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయి.రాష్ట్ర పయోజనాలను పట్టించు కోకుండా విద్యుత్ ఒప్పందాలను చంద్రబాబు చేసుకున్నారు.. ట్రూ అప్ ఛార్జీలు ఎత్తేస్తానని బాబు చెప్పగలరా..? ప్రపంచవ్యాప్తంగా సోలార్ విద్యుత్ ధరలు తగ్గుముఖం పడితే. రాష్ట్రంలో మాత్రం యూనిట్ను ఏడురూపాయలకు కొనుగోలు చేసేలా చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారు. ఇలాంటి నిర్ణయం వల్ల ఎంతో నష్టం జరిగింది.ైతులకు సంబంధించి సబ్సిడీ బకాయిలుకూడా చెల్లించలేదు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటినిచెల్లించారు.వినియోగదారులతో పాటు రైతులపై భారం పడకుండా చేశారు.ట్రూ అప్ చార్జీలు చంద్రబాబు హయాంలోనే వచ్చాయి. కానీ తనకు ఏమీ తెలియనట్టు చంద్రబాబు మాట్లాడారు. రైతులకు మీటర్లను పెట్టనివ్వబోమని ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు చెప్పారు.. ఇప్పుడు ఆ విషయాన్ని ప్రస్తావించకుండా దాటవేశారు.ఎన్నికలముందుమీటర్లు ఉరి తాళ్లు అన్న చంద్రబాబు ఇప్పుడైనా స్పందించాలి అనికాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు

రైతు సేవా కేంద్రంలో పశుగ్రాస వారోత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న- పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కొండి కందుకూరు గ్రామములో రైతు సేవా కేంద్రం నందు పశు గ్రాస వారోత్సవాలు కార్యక్రమంకు కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్ హాజరై రైతులకు మేలైన పశు గ్రాసాల సాగు వాటి ప్రాముఖ్యత గురించి వివరించినారు. మేలైన పశు గ్రాసాలు సాగు చేయడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి తద్వారా పాడి పోషణ లాభదాయకంగా ఉంటుందని పశు పోషకులకు అవగాహన కలిపించినారు సూపర్ నేపియర్ బహు వార్షిక పశు గ్రాసం నీటి వసతి ఉన్న వాళ్ళు నాటుకోవడం వలన ఒక హెక్టర్ కి 80 నుండి 100 టన్నుల పశు గ్రాసం లభిస్తుంది అని గడ్డి ఖత్తిరించే మిషన్ వాడటం వలన 10 నుండి 20 శాతం గడ్డి వృధా కాకుండా, 5 నుండి 10 శాతం పాల దిగుబడి వస్తుంది అని కసువుల గడ్డిని 3 నుండి 4 అంగుళాలు సైజు గడ్డి కత్తిరించడం వలన రుచిగా ఉండి ఆహారం బాగా తీసుకొంటాయని తద్వారా పాల దిగుబడి పెరుగుతుంది అని తెలియజేసారు. కార్యక్రమం లో కోవూరు పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ సీసనల్ గా వచ్చే వ్యాధులు గురించి అవగాహన కలిపించినారు వర్షాలు పడటం వలన గొంతు వాపు జబ్బు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు రైతులు వేయించుకోవాలని గొర్రెలలో నీలి నాలుక వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని సన్న జీవాల రైతులకు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో పశు వైద్య సహాయకులు విజయం సాగర్, జయ సుహాస్, లోకేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లలమూడి గ్రామంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం ద్వారా నిర్మితం అవుతున్న బెజవాడ శ్రీను గొర్రెల షెడ్ ని పరిశీలించారు.

ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎస్ టి యు కందుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజ మనోహర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకే గొడ్డలి పెట్టు గా ఉన్న 117 జీవోను రద్దు చేయాలని, తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే గుర్తింపు చేయాలని మాట్లాడటం జరిగింది. హై స్కూల్స్ ప్లస్ లో టీచర్స్ ని సర్దుబాటు చేసేటప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకే సర్దుబాటు చేయాలని, ఏ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయుడి మీద పని భారం లేకుండా చూడాలని మాట్లాడటం జరిగినది. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సి హెచ్ ఆదినారాయణ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాకుండా, సరైన విధానాలను అమలుపరుస్తూ విద్యావ్యవస్థను పురోగామి దిశలో ప్రయాణించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుల మేకల మోహన్ రావు, కందుకూర్ మండలం అధ్యక్షులు జి వెంకట్రావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్కే హబీబుల్లా, మండల కార్యదర్శి కే రాంబాబు, మండల ఉపాధ్యక్షులు డి సుధాకరరావు పాల్గొన్నారు.

శాఖాహార సద్భావన యాత్ర

విశాలాంధ్ర- పీలేరు :-కొటాల జేతవనం పిరమిడ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పీలేరు నందు శాఖాహార ర్యాలీ శ్రీ బ్రహ్మర్షి పితామహ పత్రి మహరాజ్ ఆశీస్సులతో సుమారు 800 మంది పిరమిడ్ మాస్టర్లు పాల్గొని శాఖాహారం యొక్క విశిష్టతను, విలువలను ప్రజలకు తెలియజేశారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం మానవుని ఆహారం పూర్తి శాకాహారమేనని, ఆదిమానవుల కాలంలో ఆహారం పట్ల అవగాహన లేని సమయంలో అన్ని జీవులను చంపి తినడం తప్ప నాగరికత వచ్చిన ప్రపంచానికి మనం ముఖ్యంగా మన భారతదేశంలో ఆధ్యాత్మిక సంపద, సనాతన సంపద తెలిపిన ఒకే ఒక్క మాట మానవుని ఆహారం శాఖాహార మాత్రమేనని, కానీ మనం విదేశీయుల ప్రలోభాలకు లొంగి జంతురుచులు మరిగి మాంసభక్షణ మొదలుపెట్టి ఆ జీవులన్నీ మనకోసమే పుట్టాయని ఒక అపోహలో జీవిస్తున్న వారికి పత్రీజీ గారు మనందరం శాఖాహారులమేనని, శాఖాహారమే తినాలి అనే ప్రభోధాన్ని పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో వివరించారు . ఈ కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరిగినది. ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి పిరమిడ్ మాస్టర్స్ పాల్గొన్నారు. జేతవనం పిరమిడ్ సెంటర్ నందు సుధాకర్ గారు శరీరం విడచి సంవత్సరమైన సందర్భంగా మూడురోజులు అమరోత్సవంలో భాగంగాపీలేరులో శాఖాహార ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు ముఖ్య కారకుడు మాస్టర్ ప్రభాకర్,పలమనేరు బాలాజీ, సంగీతంలో పిప్పళ్ళ ప్రసాదరావు, గణేష్ రాయచోటి, సతీష్ చింతామణి, కందుకూరు అనంతపురం కర్నూలు జిల్లాల నుండి అనేకమంది మాస్టర్స్ పాల్గొన్నారు.

నిమ్మ చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామంలో ప్రగడ నరసింహం అనే రైతు పొలంలో నిమ్మ చెట్లు నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వలేటివారి పాలెం మండలం అంక భూపాలపురం సర్వే నెంబర్ 63/3 లో0.24 సెంట్లు భూమికి యజమాని అయిన పెగడ నరసింహం పశువుల మేత వేసుకున్న తరుణంలో పెగడ నరసింహారావు, ప్రగడ మాలకొండయ్య, ప్రగడ సత్యనారాయణ, ప్రగడ అక్కమ్మ, ప్రగడ మనోజు, ప్రగడ బాలకృష్ణ, ప్రగడ ఓంకారం అనే వ్యక్తులు తమ పొలంలోని పశువుల మేతను ట్రాక్టర్ తో అక్రమంగా దున్నడంతో వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని సదరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రగడ నరసింహం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వారిపై కేసు నమోదు చేశారని అయినా వారిపై చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. అయితే సోమవారం మరల ప్రగడ నరసింహం పొలంలో వేసుకున్న నిమ్మ చెట్లను గతంలో పశువుల మేతను ట్రాక్టర్ తో అక్రమంగా దున్నిన వ్యక్తులే తిరిగి నరకటం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో వారిపై కేసు పెట్టిన వెంటనే పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే నేడు నిమ్మ చెట్లను వారు నరికే పరిస్థితి ఉండేది కాదని దీనికి పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణం అని ఆయన ఆరోపించారు. ఎప్పటికైనా నిమ్మచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకొని ప్రగడ నరసింహం అనే రైతుకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆయన కోరారు. నేటిపక్షంలో సిపిఐ పార్టీ తరపున కార్యాచరణ రూపొందించుకొని ఆ రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మర్రి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయాలి:బాస్

విశాలాంధ్ర- పీలేరు : ఎస్టీ కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయాలని -భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు పాలకుంట శ్రీనివాసులు పేర్కొన్నారు. గత నెల 29వ తేదీన సివిల్ రైట్స్ డే ని ఆగ్రహారం పంచాయతీ ఆరేంవారిపల్లి ఎస్టీ కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ఆ సమావేశంలో సంఘాల నాయకులు పలు సమస్యలపై మాట్లాడి పరిష్కరించవలసిందిగా కోరడంతో నేడు తహసిల్దారు కార్యాలయం నందు పలువురు అధికారులతో మరియు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో తహసిల్దార్ మహబూబ్ బాషా అధ్యక్షతన రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి సివిల్ రైట్స్ డేలో కమిటీ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులు ఎప్పటి లోపు సమస్యలను పరిష్కరిస్తారని తహసిల్దార్ కోరడంతో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి తన పరిధిలోని కాలనీ లో ఉన్న బోరు కు మరమ్మత్తులు చేసి నీటి సమస్య లేకుండా చేస్తానని అదేవిధంగా ఎస్టీ కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయవలసిందిగా గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి రెజలేషన్ తయారుచేసి సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో నీటి సమస్యను, ఎస్టి కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ కాలనీవాసులకు రెండు రోజుల్లో స్మశాన వాటికకు స్థలం చూపిస్తామని అలాగే కమ్యూనిటీ భవనానికి స్థలం చూపిస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ కాలనీ నందు రెండు వీధులకు విద్యుత్తు లైను తీసి ఐదు రోజుల్లో కాలనీ వాసులకు కరెంటు సమస్య లేకుండా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్ రెడ్డి, భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు పాలకుంట శ్రీనివాసులు, ముల్లంగి కృష్ణయ్య, మాల మహానాడు నాయకులు తుమ్మల ధరణి కుమార్ , నగిరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున,ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోట వెంకటేష్, వెంకటా చలపతి, జాన్ నాయకులు రెడ్డయ్య, అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలో విద్య రంగంలో రాణించాలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లి :మైనారిటీ విద్యారంగంలో రాణించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ అవుతూ ఉన్నత పాఠశాలలో జరిగిన స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎమ్మెల్యే షాజహాన్ భాషా అన్నారు మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ అవుతూ ఉన్నత పాఠశాలలో జరిగిన స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ముందుకెళ్లాలన్నారు ముస్లిం మైనారిటీలు మరియు ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలిపారు

కరెంట్ షాక్ తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాంధ్ర-నెల్లూరు:విడవలూరు మండలం ఊటుకూరు గ్రామం సమీపంలోని జొన్నవాడ శయ్యకు చెందిన రొయ్యలగుంట్ల వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి కరెంటు షాక్ కొట్టి చనిపోయినట్లుగా న్నాడు.మృతుని వివరాలు తెలియాల్సి వుంది మృతుడు రొయ్యల దొంగతనానికి వచ్చినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.విడవలూరు పోలీస్ లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలినడకన మాలకొండకు

టిడిపినేత నూకరాజు మదన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వరుసగా3వసారి అఖండవిజయంసాధించడంతోతమ ఇలవేల్పు మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దగ్గరకి కాలినడకన మొక్కు తీర్చుకునేందుకు19 డివిజన్ కార్పొరేటర్ నూకరాజు జ్యోతి నూకరాజు మదన్ మోహన్ రెడ్డి మంగళవారం నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుంచి బయలుదేరి వెళ్లారు.ఈకార్యక్రమానికి టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి సుజిత, మాజీ మేయర్ భాను శ్రీ తదితరులు హాజరయ్యారు. ఇరుకళలపరమేశ్వరిఅమ్మవారి దేవస్థానంలో పూజాకార్యక్రమాలు అనంతరంవారు కాలినడకనకార్యక్రమాన్నిప్రారంభించారు. ఈసందర్భంగా నూకరాజు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిహ్యాట్రిక్ విజయం సాధించారని,తనమొక్కునుతీర్చుకునేందుకు 50 మందితో కలిసి కాలినడకన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలనిదేవుడినికోరుకున్నారుఈకార్యక్రమంలోపలువురు కార్పొరేటర్లు, టిడిపినేతలు పాల్గొన్నారు.

నిమ్మ చెట్లు నరికిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఓలేటి వారి పాలెం మండలం అంక భూపాలపురం సర్వే నెంబర్ 63/3 లో0.24 సెంట్లు భూమిలో పశువుల మేత వేసుకున్న రైతు పెగడ నరసింహం 19.01.2024 తేదీన పశువుల మేతనే ట్రాక్టర్ తో అక్రమంగా దున్నివేసిన పెగడ నరసింహారావు పెగడ మాలకొండయ్య పెగడ సత్యనారాయణ పెగడ అక్కమ్మ పెగడ మనోజు పెగడ బాలకృష్ణ పెగడ ఓంకారం అప్పట్లోనే ఓలేటివారిపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతు పెగడ నరసింహం అక్రమంగా జొన్న పైరును చెడగొట్టినందుకు వలేటివారిపాలెం తేదీ 10 /04/2024 33/3024 నమోదైనది సెక్షన్447.427.506. సెక్షన్ల కింద కేసు నమోదు అయినది ఇంతవరకు వారిని అరెస్టు చేయ నందు వలన నిమ్మ చెట్లు ఈరోజు నరికినారు ఈరోజు ఉదయం నిమ్మ చెట్లు నరికిన పెగడ మాధవ తెగడ అక్కమ్మ పెగడ రమాదేవి పెగడ మాలకొండయ్య పెగడ మాల్యాద్రి పెగడ సులోచన పెగడ మనోజు పెగడ సత్యనారాయణ పెగడ సిన్నారాయణ పెగడ బలరామయ్య పెగడ భార్గవ్ నిమ్మ చెట్లను నరికిన పోలీసు ఉన్నత అధికారులు స్పందించి సమగ్రమైన విచారణ చేయించి ఇలాంటి ఘటనలో పునరావత్వం కాకుండా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పియంఎస్ యంఎ

విశాలాంధ్ర- పీలేరు : ప్రతి నెల 9న జరిగే పియంఎస్ యంఎ రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ లు కార్తీక్ కుమార్, సతీష్ కుమార్, శైలజ (ఆయుష్)ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీలకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త హీనత రాకుండా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శైలజ (ఆయుష్), సీహెచ్ఓ జయలక్ష్మి, హెచ్ ఈ ఉషారాణి, సూపెర్వైసోర్, రమాదేవి చిన్నప్ప ,సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర–ఉదయగిరి: స్థానిక పట్టణంలోని కరీమా వీధిలో సీజనల్ పై మంగళవారం వైద్య సిబ్బంది అవగాహన స్థానికంగా జ్వరం కేసులు ఎక్కువగా ఉన్నాయన్న సమాచారంతో గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ఎం శివ కల్పన ఆదేశాల మేరకు కరిమా వీధి ప్రాంతంలో వైద్య సిబ్బంది ఆరోగ్య సహాయకులు, ఏ.ఎన్.ఎంలు ,ఆశా కార్యకర్తల తో కూడిన వైద్యబృందాల ను ఏర్పాటు చేసి ఇంటింటి లార్వా జ్వరం కేసుల సర్వే చేయడం జరిగింది. సర్వేను గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.జి.నౌషద్ బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా వీధి ప్రజలకు డెంగ్యూ, డయేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగ తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రజలు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు వాటిపై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు ఆరోగ్య అవగాహన కలుగజేశారు. జనాభా నియంత్రణ గురించి ఈనెల 11న ప్రపంచ జనాభా దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. చిరు వ్యాధులకు ఆరోగ్య శిబిరము ద్వారా చికిత్స అందజేసినారు ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి కే.నాగార్జున,ఆరోగ్య పర్యవేక్షకులు వై చెన్నయ్య,ఆరోగ్య సహాయకులు కే.శ్రీనివాసులు,జి.శ్రీనివాసులు, ఎస్ కె రబ్బాని,ఏ.ఎన్.ఎం లు ఏ.నూర్జహాన్,ఎం.స్వాతి,కె.జయమ్మ, ఆశా కార్యకర్తలు సలోమి, శ్రీదేవి, మహబూబ్ జానీ,నా జున్ను,పీ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యాలయంలో చిత్రపటాల ఆవిష్కరణ

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలుమేజర్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశంపార్టీనాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, చిత్రపటాలను ఆవిష్కరించడం జరిగింది. నూతనప్రభుత్వం ఏర్పాటైన తరువాత అన్నిప్రభుత్వ కార్యాలయాలలో పైచిత్రపటాలు ఉండాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్రపటాలను ఆవిష్కరించడం జరిగిందని వారన్నారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు, గనిపెనేని నాగరాజు, ఆవుల సురేష్ ,బోగిరి ప్రభాకర్ ,పోతల కిష్టయ్య, దేవరాల తిరుపతి, బిజెపినాయకులునూకసాని శ్రీనివాసులు, మహిళా నాయకులు అరుణమ్మ పార్వతి, ప్యాట్రిక్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో దుకాణాలలో చోరీకి విఫలయత్నం

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలు రైల్వే గేటుకు పడమటి వైపుఉన్న ఐదు దుకాణాలలో సోమవారంరాత్రి చోరీ చేసేందుకు గుర్తుతెలియని దొంగలు విఫలయత్నం చేశారు. మంగళవారం తెల్లవారు జామున దుకాణాలు తెరిచేందుకు వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉండడంతో బిత్తరపోయారు. అయితే చోరీ జరిగిన ఐదు దుకాణాలలో ఎలాంటి వస్తువులు పోకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు చోరీకి యత్నించిన దుకాణాలలో ఒక ఏటీఎం కూడా ఉంది. అయితే అది ఖాళీ ఏటీఎం కావడంతో ఎలాంటి నగదు చోరీకి గురి కాలేదు. సమాచారం తెలుసుకున్న పోలీసులు దుకాణాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పరీక్షలు

విశాలాంధ్ర –రాపూరు : రాపూరు మండలంలోని వెపినాపి ప్రభుత్వ ప్రాథమిక అరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఎ (ప్రధాన మంత్రి సురక్షితమాతృత్వ అభియాన్) కార్యక్రమం క్రింద మంగళవారం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి అద్వర్యాన గర్భవతులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపూరు మండల పరిధిలోని మొత్తం 62 మందిగర్భ వతులను డాక్టర్లు పరీక్షించి వారికి అవ సరమైన రక్తపరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. రక్తహీనత ఉన్న వారికి ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్ ఎక్కించడం జరిగినది.స్కానింగ్ అవసరమైన వారిని గుర్తించి రాపూరు సిహెచ్ సిక రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేపినాపి పి హెచ్ సి డాక్టర్ ప్రమీలా రాజకుమారి, సూపర్ వైసర్ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు మరియు గర్భవతులు పాల్గొన్నారు.

అన్నా ఆ పోస్టు నాకు ఇవ్వాలి

విశాలాంధ్ర–సీతారామపురం: ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో సీతారాంపురం మండలంలో అన్నా నాకు ఆ పోస్ట్ కావాలని కూటమి కార్యకర్తల పాఠం పోటీ పడుతున్నారు ఫీల్డ్ అసిస్టెంట్. ఉపాధి హామీ. రేషన్ డీలర్ల పోస్టులు తమకే కావాలంటూ , డిమాండ్ చేస్తున్నాడంతో మండల ద్వితీయ శ్రేణి నాయకులు తలలు పట్టుకుంటున్నారు ఒక్కొక్క పంచాయతీలో నలుగురు చొప్పున పోటీ పడుతున్నారు అయితే ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం, పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా నిలబడిన వారికి న్యాయం చేయాలని నాయకత్వం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది ఏది ఏమైనా పార్టీని కనిపెట్టుకున్న వారికి న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నిలిచిపోయిన జల్ జీవన్ పథకాలు

ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని పరిశీలించిన మాజీ మండల ఉపాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర–కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక మదర్ ప్లాంట్ ను పరిశీలించిన మాజీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తగినంత సురక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్రంలోని తాగునీరు పారిశుధ్య జలశక్తి మంత్రిత్వ శాఖ జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నేషనల్ జల్ జీవన్ మిషన్ లో భాగంగా 2019 ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. 2024 నాటికి ఫంక్షనల్ గృహ టాప్ కనెక్షన్ల ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు 55 లీటర్ల సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలనేది జల్ జీవన్ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పరిమాణంలో ఈ పథకం కింద నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా గల 19 కోట్ల గ్రామీణ గృహాలలో నేటికి 12 కోట్ల గృహాలకు అనగా 63 శాతం గృహాలకే కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేయబడుతుంది. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కొండాపురం మండలం అత్యంత వెనకబడి ఉంది. ఈ మండల పరిధిలో 19 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలో సుమారు పదివేల కుటుంబాలలో 40 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాలలో భూగర్భజలంలో ఫ్లోరిన్ ప్రభావం అధికంగా ఉంది. ఇప్పటికీ అనేక గ్రామాల ప్రజలు అధిక ఫ్లోరిన్ కలిగిన నీటిని తాగాల్సి వస్తుంది. కొంతమంది వాటర్ ప్లాంట్ల నుండి మంచినీటిని కొని తాగుతున్నారు. వ్యాపారస్తులు, సంపన్నులైతే పక్క మండలాల నుంచి తాగునీటిని తెప్పించుకుని తాగుతున్నారు. ఉద్యోగస్తులయితే ఇక్కడ నివాసం ఉండడానికి భయపడుతున్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సక్రమంగా అమలు జరిగితే మండల ప్రజానీకానికి సురక్షిత తాగునీటి కష్టాలు తీరుతాయి. మండలంలో జల్ జీవన్ మిషన్ కింద రూ. 4.82 కోట్ల నిధులతో 26 తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నా కొండాపురం మండలంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని కొండాపురం, వెలిగండ్ల చింతల దేవి, తూర్పు ఎర్రబల్లి ,గరిమినపెంట , కొమ్మి పంచాయితీలలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు ప్రారంభమైన 15 పథకాల్లో కొన్ని శంకుస్థాపనలతోనే నిలిచిపోయాయి. కొన్ని వివిధ దశల్లో నిలిచిపోయి ఉన్నాయి. కొన్నింటి ద్వారా అరకొర సేవలు మాత్రమే అందుతున్నాయి. ఈ పథకం కింద పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. అధికారులు అటువంటి చోట్ల రీ టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి గ్రామాలలో తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే ట్యాంకర్లకు సంబంధించి ట్రాక్టర్లు టైర్లు లేకపోవడం ఆశ్చర్యానికి గురైనట్లు ఆయన తెలిపారు కొన్ని ట్రాక్టర్లు అయితే కర్ర తుమ్మ చెట్లల్లో కూరుకుపోయి తుప్పు పట్టి పోయి ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాగల సురేష్ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కారానికై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోయి మదర్ ప్లాంట్ ను తిరిగి పునరుద్ధరణ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు జిల్లా రైతు అధ్యక్షుడు ఫోనేలినేని రమేష్ ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్య రామకృష్ణమండల యువత అధ్యక్షుడు దాసరి అశోక్ కిలారి నరేంద్ర తదితరులు ఉన్నారు

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో

విశాలాంధ్ర–సీతారామపురం: ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారి మస్తాన్ వలీ మంగళవారం పరిశీలించారు .సీతారాంపురం మండలం కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనా కార్యక్రమా ఎలా నిర్వహిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం తమకు భోజనాన్ని అందిస్తున్నారని విద్యార్థులు తెలిపినారు. ఎంఈఓ మస్తాన్వలి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం విద్యార్థులతోటే కలిసి భోంచేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు కోదండరాంపురం దేవాంగులు వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం మొదటి మంగళవారం సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి అర్ధనారీశ్వర అలంకారం నిర్వహించడం జరిగినది ఉభయ దాతలుగా యారాశి రవికుమార్ శివలక్ష్మి దంపతులు వ్యవహరించారు. భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

పాఠశాల మౌలిక వసతుల పురోగతి పనుల పరిశీలన

విశాలాంధ్ర–ఉదయగిరి: మండల పరిధిలోని కృష్ణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతులు పురోగతి పనులను మండల విద్యాధికారి(2) తోట శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపుతరగతి గదుల నిర్మాణము, నూతనంగా మంజూరైన టాయిలెట్స్ నిర్మాణ పనులను, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు మధ్యాహ్న భోజన శాల పరిశీలిస్తూ కాంక్రీట్ పనులకు, స్లాబునకు , ప్లాస్టింగ్స్ కు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట వాటర్ తో క్యూరింగ్ చేయాలని వేసవి సెలవులలోనూ టాయిలెట్స్ పనులు భోజనశాల పనులు దగ్గరుండి పూర్తి చేయించిన ప్రధానోపాధ్యాయులు శివరామిరెడ్డి ని, ఫిజిక్స్ ఉపాధ్యాయులు రమేష్ నుఅభినందించారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము – రాపూరు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం. 09/2024. **టెండరు ప్రకటన** తేది: 08.07.2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలము, రాపూరు గ్రామ పంచాయతికి చెందిన ఈ క్రింది షెడ్యూలులో కనపరిచిన పారిశుద్ధ్య సిబ్బంది సరఫరా చేయుటకు ఎదురుగా పొందుపరచిన టెండరు ధరావత్తు రుసుము చెల్లించి సీల్డు టెండర్లు 15.07.2024 ఉదయం 11.00గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు రాపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున తెరవబడును. సదరు వివరములు కార్యాలయపు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	తే. 01.4.2024ది నుండి తే 31.03.2025 ది వరకు ఒక సం॥ కాలమునకు గ్రామ పంచాయతి ఏరియాలో వీధులు శుభ్రముగా చిమ్ముటకు (మరియు) సైడ్ కాలువలు శుభ్రము చేయుటకు స్వీపర్లు 18(పద్దెనిమిది) (మరియు)రక్షిత మంచినీటి సరఫరా చేయు పంపు ఆపరేటర్లు-11 (పదకొండుమంది) పార్కు వాచ్‌మెన్-1 ఒకటి, కార్యాలయము నైట్ వాచ్‌మెన్-1 (ఒకటి), డ్రైవర్లు -2 (రెండు), మొత్తము సిబ్బంది 33మందిని సప్లయి చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై నియామకం మీద మనిషి ఒకటికి రోజు ఒకటికి రేటు నెల 1కి రేటు నమోదు చేయవలెను. సప్లయి చేయు మొత్తము 33 మందిని గ్రామ పంచాయితికి సంబందించిన ఇతర పనులు నిర్వహణకు వినియోగించబడును.జివో ఎంఎస్. నెం. 551.	రూ1000/-

గమనిక: పై తెలిపిన టెండర్లు తేది యందు అనివార్య కారణముల వలన ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటించిన యెడల మరుదినమునకు వాయిదా వేయబడునని తెలియజేయడమైనది.

సం//- **ఎన్. శ్రీనివాస రావు**,పంచాయతీ కార్యదర్శి, రాపూరు గ్రామ పంచాయితీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

తిరుమలకు అమరావతి రైతుల పాదయాత్ర

విశాలాంధ్ర- మనుబోలు : అమరావతి రైతులు తిరుమలకు పాదయాత్రగా వెళుతూ మార్గమధ్యమైన మనుబోలు మంగళవారం ప్రవేశించారు. ఈ సందర్భంగా కృతజ్ఞత పాదయాత్ర ఫ్లెక్సీ చేతపట్టి ర్యాలీగా సుమారు 50 మంది రైతులు తిరుమలకు బయలుదేరి వెళుతూ మనుబోలు మీడియాతో మాట్లాడారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అమరావతికి మహర్దశ వస్తుందని తాము ఆ తిరుమల స్వామికి మొక్కుబడి తీర్చేందుకు వెళుతున్నామని తెలిపారు. దేవుళ్లకు న్యాయ దేవుళ్ళకు ఓటర్ దేవుళ్ళకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాథ్యంలో అమరావతి అభివృద్ధి జరగడం ఖాయమని తెలిపారు.

నెల్లూరులో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, రాష్ట్ర సమితి సమావేశాలు జయప్రదంచేయండి.ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, నెల్లూరు జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ పముజుల హరి, పిలుపునివ్వడం జరిగింది. కామ్రేడ్ పముజుల హరి మాట్లాడుతూ,10 తేదీన చేనేత కార్మిక సంఘం,రాష్ట్ర సమితిసమావేశాలు, నెల్లూరులోని రామకోటయ్య భవన్, (సిపిఐ పార్టీ ఆఫీస్) సంతపేట, నెల్లూరు.నందు జరపాలని చేనేత రాష్ట్ర సమితి నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం, ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి, ప్రభుత్వం, చేనేత కార్మికుల అభివృద్ధికి అండగా, ప్రభుత్వ పాత్ర ఏ విధంగా ఉండాలో అటువంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అంశం పైన చర్చించి రానున్న రోజుల్లో చేనేత కార్మికుడుకి అండగాఎలాంటి కార్యక్ర మాలు రూపు దిద్దుకోవాలో,మరికొన్ని ఇతర అంశాలపై చర్చ జరిపి కార్యాచరణ రూపకల్పన గాను అదేవిధంగారాబోయేటువంటి చేనేత మహాసభలు ఏ విధంగా జయ ప్రదం చేయాలో పలుఅంశాల పైన చర్చలు సాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా ఈ సమితి సమావేశాలకు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి. సత్యనారాయణమూర్తి , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పముజల దశరథరామయ్య, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, పిల్లలమర్రి నాగేశ్వరరావు , బుడిగె మాధవ స్వామి,రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొంటారని తెలియజేశారు..

ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఆర్టీసీ డిపోను, బస్టాండ్ ను మంగళవారం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి. విజయ రత్నం సందర్శించారు డిపో మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి డిపోలో గ్యారెజ్ను బస్టాండ్‌లోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఎం విజయరత్నం మాట్లాడుతూ జిల్లాకు కొత్తగా 110 ఆర్టీసీ బస్సులు రావడం జరుగుతుం దని తెలియజెసారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ డిపోలో పనిచేస్తు న్న కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు కండక్టర్లు, కరిముల్లా, జనార్దన్, మల్లికార్జున్ రెడ్డి, రసూల్ అహ్మద్, చెన్న కేశవ లకు నగదును అందజేయడం జరి గిందన్నారు. కార్మికులతో మీటింగ్ నిర్వహించి డిపో అభివృద్ధికి అవసరమైన సలహాలను, సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈయన వెంట డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ కమిటీ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది ఈ సమావేశం పాఠశాల ప్రధానో పాధ్యాయులు షేక్ నాయబ్ భాషా ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి హామీ ఇస్తున్నాము మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి ప్రైవేటు పాఠశాలల కంటే ఉన్నతంగా విద్యను బోధిస్తాము అని అన్నారు ఏ ప్రైవేటు పాఠశాలల్లో లేనివిధంగా సౌకర్యాలు స్టూడెంట్ డెస్క్ ఐఎఫ్ ప్యానెల్స్ అన్ని అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలలో విద్యార్థుల మౌలిక సదుపాయాల పురోగతి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నవి త్వరలో నూతన తరగతి గది నిర్మాణం ప్రారంభిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు కమిటీ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుందర రామిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై పనిచేయాలి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించాలి యల్లాయపాలెంసచివాలయం పరిశీలన, ఫిర్యాదులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్వీకరించారు. గ్రామీణ ప్రజావసరాలు తీర్చడంలో సచివాలయాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు.మంగళవారం యల్లాయపాలెం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన అనంతరం సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న తీరును పర్యవేక్షించారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ప్రజలతో మమేకమై పనిచేయాలని, పారిశుధ్యం వ్యవసాయం, సాంఘిక సంక్షేమ తదితర విభాగాలకు చెందిన సచివాలయ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం యల్లాయపాలెం గ్రామస్థులతో సమావేశమయ్యారు. పెన్షన్లు, ఇళ్ళపట్టాలు,స్థానికంగారోడ్లు, డ్రైన్లు తదితం స్థానిక సమస్యలకు సంబంధించిన విజ్ఞప్తులు స్వీకరించారు. తాగునీటి సమస్యకు సంబంధించివిపిఆర్ ఫౌండేషన్ ద్వారాఆర్ఓవాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. అనంతరం యల్లాయపాలెం హైస్కూల్ను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యాసంబంధ విషయాలపై చర్చించారు. విద్యార్థినీ విధ్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో కొడవలూరు ఎంపిడిఓ ప్రద్యుమ్నరావు, టిడిపి మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, బెజవాడవం శీధర్రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నేతలు వెంకట్రామి రెడ్డి,వంశీ,భూలోక విజయ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కలెక్టర్ కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యములో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓఆనంద్ని మర్యాదపూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకట స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈదూరు కరుణమ్మ, సంయుక్త కార్యదర్శులు ఈదూరు విజయకుమార్,లక్కాకుల పెంచలయ్య,జి సువర్ణ, జిల్లా మహిళా చైర్ పర్సన్ ఉదయగిరి చిన్నమ్మ,నెల్లూరు తాలూక అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తూర్పు యాదవపాలెం జలమయంపై

కమిషనర్కు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ కందుకూరు పట్టణంలోని తూర్పు యాదవపాలెం నందు రాత్రి కురిసిన అకాల వర్షానికి తూర్పు యాదవపాలెం జలమయమయ్యాయి కాలనీలోకి భారీగా వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరిగినది. ఈ విషయం కందుకూరు మున్సిపల్ కమిషనర్ కి స్థానిక వార్డు నాయకులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కమిషనర్ కి తెలియజేయడమైనది... ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను గుమ్మడి బ్రహ్మయ్య,గుమ్మడి శివ, కాకుమాని మాల్యాద్రి, పొడపాటి రాధా తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో

మైన్ డైమండ్ షో ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ నెల్లూరు షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మోడల్ మిస్ లతీఫా పాల్గొని మైన్ డైమండ్స్ షో ని ప్రారంభించారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ ఈ సంస్థ తమ నెల్లూరు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు గా మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల 2023 మోడల్ మిస్ లతీఫా సమక్షంలో ప్రారంభించారు, వినియోగదారులు, శ్రేయోభిలాషులు,ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నెల్లూరు షోరూంలో మంగళవారం నుంచి 14 వ తేదీ వరకు డైమండ్ షో కొనసాగుతుందని షోరూం హెడ్ షాహిల్ తెలిపారు వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 5% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. విక్రయించేటప్పుడు నూరు శాతం బి.ఐ.ఎస్ హోల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ జి ఐ మరియు జి ఐ ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది అని తెలియజేశారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి..

కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, నేడు 350కి పైగా షోరూంలు, 14 హోల్‌సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచిందని మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుందని నిర్వాహకులు తెలిపారు.